
# సత్యవాక్కు



# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**JUNE - 2011**

సంవత్సర చందా రూ. 50/-

# సంక్షిప్త వార్తలు

2011 ఏప్రియల్ 26,27,28 తేదీలలో వీధివారిలంకలో యున్న క్రీస్తుసంఘము సువార్త కూడికలు నిర్వహించిరి.ఆ కూటములలో వి.రాజావిజయకుమార్, జి.షద్రక్, యస్.ఏలియా, ఎ.అబ్బాయి, యస్.కృష్ణమూర్తి గార్లు చక్కటి వాక్యపరిచర్య చేసిరి. జి.చిట్టిబాబు గారు దేవుడున్నాడా!యను అంశముపై ప్రసంగించిరి. మూడురోజులలోను సుమారు వెయ్యిమందికిపైగా హాజరై వాక్యమును వినిరి. హాజరైనవారందరికీ స్థానిక క్రీస్తుసంఘము మంచి భోజన సదుపాయము కల్పించిరి. 5గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. వీధివారిలంకలో సోదరులు కోనాల డేవిడ్‌గారు వాక్యపరిచర్యచేయుచున్నారు.

2011 ఏప్రియల్ 29,30 తేదీలలో కాకినాడ సర్పవరం మండపం కోలనీలోయున్న క్రీస్తు సంఘము దేవుని రాజ్యసువార్తసభలు ఘనముగా నిర్వహించిరి. ఆ సభలలో సోదరులు యమ్.ఆల్‌ఫ్రెడ్(పనసపాడు), వి.సుదర్శన రావు(రాజమండ్రి), టి.ప్రసన్న విజయకుమార్(ద్రాక్షారామ), జాషువా గూటం గార్లు వాక్యపరిచర్య చేసిరి. రెండవ దినమున వర్షమువలన కొంత అభ్యంతరము కలిగినను, అనేకమంది హాజరై వాక్యమును వినిరి. అచ్యుతాపురం,జయంతినగర్ సర్పవరం,పనసపాడు,మొదలగు స్థానిక సంఘముల నుండి సోదరసోదరీలు అనేకులు హాజరై గొప్ప ఆత్మీయనుభూతి పొందిరి.అచ్యుతాపురం లోను, మండపం కోలనీ లోను సోదరులు కె.సాల్మన్ రాజుగారు మంచిపరిచర్య చేయుచున్నారు. సువార్తకూటములు ఘనముగా నిర్వహించుటకు స్థానిక సహోషుద్దులు, నాయుడిగారి కుటుంబము,తదితరులు నిర్విరామ కృషి చేసిరి. రెండురోజులు హాజరైన వారందరికీ ఉచిత భోజన సదుపాయమును స్థానిక సంఘము కల్పించిరి. సోదరులు భాస్కర్ పోలుగారి సహకారముతో సాల్మన్‌రాజుగారు చేయుచున్న సువార్త పరిచర్య అభినందనీయము.

2011 మే నెల 13,14,15 తేదీలలో తెనాలి మోరిస్‌పేటలో యున్న క్రీస్తుసంఘము వేసవి వొకేషనల్ బైబిలు క్లాసులు నిర్వహించిరి.అనేక యువతీయువకులు హాజరై దేవుని వాక్యమును ఆసక్తితో వినిరి. క్లాసులలో ఆసక్తితోపాల్గొనిరి.ఆ క్లాసులలో సోదరులు సి.హెచ్.సద్గుణరావు(కాకినాడ,సత్యవాణి),యస్.ప్రభుదాసు(చిలువూరు),కె.రూబేను(బలావరం)గార్లును, గొరికపూడి జాన్సన్ గారును వాక్యపరిచర్య చేసిరి. ముఖ్యముగా తెనాలి స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ డైరక్టర్ జాన్సన్ గారు కుటుంబ సమేతంగా నిర్విరామ కృషి చేసి,తమ ప్రార్థన ఫలితముగా ఈ క్లాసులను జయప్రదముగా నిర్వహించిరి. వారు అభినందనీయులు.

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH


P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 31 | జూన్ - 2011 | సంచిక - 11


## జ్ఞానము గలవాడు ఇతరులను రక్షించును
(He that Winneth Souls is wise)

మీరు పరలోకానికి వెళ్లగోరుచున్నారా? అవునని ప్రతివారు జవాబిస్తారు. అయితే మీరు ఎంతమందిని రక్షించగలిగారు? ఎంతమందిని క్రీస్తులోనికి నడిపించారు? ఎవరినీ లేదని మీరు జవాబిస్తే. మీరు పరలోకానికి వెళ్లలేరు. పరలోకంలో ఒంటరిగా ఎవరు ప్రవేశించలేరు. "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 15:2).

మొదటి శతాబ్దపు క్రీస్తుసంఘానికి సువార్త ప్రకటనను గూర్చిన ఆసక్తి చాల యున్నది. వారు ఎక్కడికి వెళ్లినను సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసారు (అపొ.కా. 8:4). అందువలన వారి కాలములోనే ఆకా శము క్రింద ఉన్న సమస్త సృష్టికి సువార్త ప్రకటింపబడింది (కొలస్స 1:23). నాడు వారికి కార్లు, బస్సులు, రైళ్లు విమానములు లేవు. అయినను సర్వసృష్టికి వారు సువార్త ప్రకటించ గలిగారు. ఈ సదుపాయాలన్నీ మనకున్నాయి, అందువలన సునాయా

సంగా ఎక్కడికైనా ప్రయాణించ గలుగుచున్నాము. గాని ఎక్కడికి వెళ్లినా అక్కడసువార్త ప్రకటించ లేక పోవుచున్నాము.

"నీతిమంతులు ఇచ్చుఫలము జీవవృక్షము. జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు" అని దైవ వేదము ఘోషించుచున్నది (సామె 11:30). "బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలిన వారై ప్రకాశించెదరు. నీతిమార్గముననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రములు వలె నిరంతరము ప్రకాశించెదరు" అని దానియేలు 12:3లో వ్రాయబడి యున్నది. గనుక నీవు క్రీస్తు మార్గములోనికి ఎందరిని నడిపించావో అంతమట్టుకు జ్ఞానివై యుందువు, అంతమట్టుకు నక్షత్రము వలె ప్రకాశించెదవు.

యేసుక్రీస్తు పాపుల రక్షకుడు. వారిని రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను (లూకా 19:10). ఆయన గొప్ప జన సమూహములకు వాక్యాన్ని బోధించారు. ఒంటరిగానున్న వ్యక్తులకు కూడా ఆయన వాక్యాన్ని బోధించారు. ఈ లోకపు గతిని మార్చడానికి ఆయన వచ్చారు. ఆ పనిని సాధించు నిమిత్తం ఆయన వ్యక్తిగత సువార్త పరిచర్యను చేసారు. ఆయన శిష్యులమైన మనము ఆయనను అనుకరించవలసిన వారము గదా?.

ఆదిమ క్రైస్తవులు ఆత్మల రక్షణయందు ఆసక్తి కలిగినవారు. వారు "ప్రతిదినము దేవాలయములోను, ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపో.కా. 5:42). అపో.పౌలు ఎఫెసు సంఘ పెద్దలతో మాట్లాడుచు, "ప్రయోజన కరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు, బోధించుచు, దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచలెనని యూదులకును, గ్రీసు దేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చు చుంటినో యిదంతయు మీకు తెలియును' అని చెప్పెను (అపో.కా. 20:20,21).

అందరు వ్యక్తిగత సువార్త సేవ చేయాలని ఆజ్ఞాపింపబడినది. గనుక ప్రతిక్రైస్తవుడు ఆత్మలను సంపాదించాలి. "కాబట్టి మీరు వెళ్లి సమస్తజనులను శిష్యులుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మని యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటి నన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి " యని యేసు ప్రభువు ఆజ్ఞాపించారు (మత్తయి 28:19–20). "వాక్యమును ప్రకటింపుము: సమయమందును, అసమయమందును ప్రయాసపడుము" అని అపో.పౌలు

తిమోతిని హెచ్చరించాడు (2 తిమోతి 4:2). గనుక సువార్త వాక్యమును బోధించే బాధ్యత ప్రతి క్రైస్తవునిపై నున్నది. మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు అని యేసుప్రభువు చెప్పారు. మనం ప్రభువును ప్రేమిస్తే సువార్త వాక్యమును అందరికీ చాటుదుము.

క్రైస్తవులైన ప్రతివారు వ్యక్తిగతముగా సువార్త ప్రకటింపకపోతే యేసు ప్రభువు యిచ్చిన గొప్ప ఆజ్ఞనెరవేరదు. మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లనివానికి శిక్షవిధింపబడునని ఆయన చెప్పారు (మార్కు 16:15,16). మనం మన పొరుగు వారికి, మన పొరుగు వారు తమ పొరుగు వారికి సువార్త ప్రకటిస్తే సర్వలోకానికి సువార్త వ్యాప్తిస్తాది. క్రీస్తును గూర్చిన వార్త రక్షించే వార్త. దాన్ని యితరులకు చెప్పకుండా మన మెట్లుండగలము?.

అపో. పౌలు రోమీయులకు యిట్లు చెప్పుచున్నాడు: "గ్రీసు దేశస్థులకును, గ్రీసు దేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును మూఢులకును నేను ఋణస్థుడను. కాగా నా వలన నైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా యున్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగ జేయుట కది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:14-16).

మనం స్వయంగా పరలోకం వెళ్లాలంటే మనం ఫలించాలి. మంచి నేలను పడిన విత్తనము అరువదంతులుగాను, నూరంతులుగాను, ఫలించినట్లు మనం ఫలించాలి. మనం క్రైస్తవులమై, నిలకడగా, భక్తిగా యుంటేనే సరిపోదు. యేసుప్రభువు ఇట్లు బోధించారు: "నేను నిజమైన ద్రాక్షావల్లిని. నాతండ్రి వ్యవసాయకుడు, నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును. ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలో పనికిరాని తీగెలను తీసి వేయును.... ద్రాక్షవల్లిని నేను, తీగెలుమీరు. ఎవడు నాయందు నిలిచి యుండునో, నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును.... మీరు నాకు శిష్యులగుదురని" ఆయన బోధించారు (యోహాను 15:1-8).

ఆత్మలను సంపాదించుట, ఆత్మలను సంపాదించువాని ఆత్మకు క్షేమము. క్రీస్తుకొరకు ఆత్మలను సంపాదించాలంటే వాక్యాన్ని చదవాలి, దానిని విశ్వసించాలి, దానికి లోబడాలి, యితరులకు బోధించాలి. నీవు క్రీస్తుకొరకు ఆత్మలను సంపాందించు వాడవైతే జ్ఞానివే !!

# విజ్ఞాన శాస్త్రము నుండి ఋజువు
# (Evidence from Science)

బైబిలు విజ్ఞానశాస్త్రపు అచ్చు పుస్తకము కాదు. గాని అది విజ్ఞాన శాస్త్రప రంగా ఖచ్చితమైనది. కాలము గడుచు కొలదీ శాస్త్రజ్ఞులు క్రొత్త వాస్తవాలను కనుగొంటారు, తద్వారా వారి ఆలోచనలు సరియని నిర్ధారించు కొంటారు; కొన్నిసార్లు తమ సిద్ధాంతములను మార్చుకొంటారు. విజ్ఞాన శాస్త్ర పుస్తకములు ముద్రించబడిన స్వల్పకాలములోనే వాటికి కాలము చెల్లుతాది గాని బైబిలు అయితే ఎల్లప్పుడు ఒకే లాగున్నది మరియు విజ్ఞాన శాస్త్రపర మైన సత్యములతో అది ఎల్లప్పుడు ఏకీభవిం చుచున్నది.

అనేక సందర్భాలలో బైబిలులో చెప్పబడిన సంగతులు యదార్థములని శాస్త్రజ్ఞులు కనుగొంటారు. కొన్ని సందర్భా లలో శాస్త్ర పరంగా కనుగొనబడిన వాస్తవ లములను బట్టి బైబిలును సరిగా అర్థం చేసికొనుటకు వీలుపడినది. అట్టివాస్త వాలు ప్రజలు బైబిలుకు చెప్పు భావార్థము లు సరిజేసుకొనుటకును, ముందు ఎరుగని కొన్ని సత్యములను కనుగొనుటకును దోహదపడినది.

**కోపర్నికస్ మరియు గలిలియో:**

నికొలాస్ కోపెర్నికస్ (1473-1543) అనునతడు భూమియు, మిగతా గోళములును సూర్యుని చుట్టూ తిరుగుచున్నవని కనుగొన్నాడు. అయితే అతని తరము వారందరు సూర్యుడే భూమి చుట్టూ తిరుగుచున్నాడని నమ్మిరి.

గలిలియో గలిలైయనునతడు (1564-1642) కోపెర్నికస్ యొక్క సిద్ధాంతాన్ని ప్రచురము చేయనారంభించి గొప్ప వివాదమునకు కేంద్రమయ్యాడు. 1615లో అతని సిద్ధాంతములు బైబిలు ప్రకారము వివాదభరితములని చెప్పి రోమన్ కేథలిక్కులు అతనిని జీవితాంతము వరకు గృహ నిర్బంధములో యుంచిరి. గలిలియో మత భ్రష్టుడని వారు చెప్పారు. 1992లో మాత్రమే అతని పైనున్న ఆయభియోగాన్ని కేథలికులు ఎత్తివేసారు.

కోపెర్నికస్ గలిలియోలు ఇద్దరు విజ్ఞాన శాస్త్రవేత్తలు. ప్రజలు లేఖనము లను పున:పరిశీలించేలాగున వారు ప్రోత్స హించారు. బైబిలు లేఖకులు సూర్యోదయం, సూర్యాస్తమయంలను గూర్చి అలంకార భాషను వాడారనుట వాస్తవం (ప్రసంగి 1:5). నేడు కూడ మనం అట్టి భాషనే వాడుచున్నాము.

సరిగా గ్రహించుకొంటే బైబిలు

శాస్త్రయుక్తముగా ఖచ్చితమైనది. నిజానికి అది కాలానికి ముందున్నది. పరిశుద్ధాత్మావేశము వలన వ్రాయుచున్న ఆ లేఖకులు "విజ్ఞానశాస్త్ర భవిష్యత్ జ్ఞానమును కలిగియుండిరి. శాస్త్రజ్ఞులు కనుగొనలేని శాస్త్రయుక్తమైన జ్ఞానమును వారు కలిగియుండిరి".

**ఖగోళ శాస్త్రము (Astronomy):**

ప్రవక్తయైన యిర్మీయా ఇట్లు వ్రాసాడు : "ఆకాశ నక్షత్రములు లెక్కింప శక్యము కానట్టుగాను, సముద్రము ఇసుక రేణువుల నెంచుట అసాధ్యమైనట్టుగాను, నా సేవకుడైన దావీదు సంతానము నునాకు పరిచర్యచేయు లేవీయులను లెక్కింపలేనంతగాను నేను విస్తరింప జేయుదును" (యిర్మీయా 33:22). ఆకాశ నక్షత్రములు లెక్కింపనలవి కావని యిర్మీయా ఇక్కడ తెలియజేసి యున్నాడు.

ఈ లేఖనము క్రీస్తు పూర్వము 600 సంవత్సరములో వ్రాయబడెను. ఆ కాలమందు కనుచూపుతో 3000 వరకు ప్రజలు నక్షత్రములను లెక్కించ గలిగేవారు. అయితే 17వ శతాబ్దములో దూరదర్శిని కనుగొనబడ గానే ఆకాశ నక్షత్రములు సంఖ్య రెట్టింపని భావించారు. నిజానికి నేటివరకు ఆకాశంలో ఎన్ని కోట్ల నక్షత్రములున్నాయో ఖగోళ శాస్త్రజ్ఞులకు తెలియదు. అవి కోటాను కోట్ల కోట్ల కోట్లున్నాయని వారంటారు. నిజానికి సముద్రపు ఇసుక రేణువుల సంగతి కూడ అంతే. మనం సెకనుకు పదిచొప్పున నక్షత్రములను లెక్కించగలిగితే మూడు లక్షల కోట్ల సంవత్సరములు అయినా ఆ లెక్క అంతము కాదు.

భూమి బల్లపరుపుగా యున్నదని ప్రజలు తలంచుచున్న వేళ భూమండలమును గూర్చి యెషయా వ్రాసాడు (యెషయా 40:22). మండలము, అను మాటలకు హెబ్రీ భాషలో అది గోళాకారములో యున్న గుండ్రము, బల్లపరుపుగా గాని చతురస్రాకారముగా గాని లేనిది యని అర్థము.

యెషయాగ్రంథము క్రీ॥పూ 700 లో వ్రాయబడెను. ప్లేటో, అరిస్టోటిల్ అనువారు 300 సంవత్సరముల తరువాత భూమి గుండ్రముగా యుండవచ్చునని తలంచారు.

**శూన్యములో వ్రేలాడుట :**

భూమి ఒక పెద్ద తాబేలు వీపు పైన వున్నట్లు ప్రజలు భావించుచున్న రోజులలో, భక్తుడైన యోబు " దేవుడు శూన్య మండలముపై ఉత్తర దిక్కున నున్న ఆకాశ విశాలమును పరచెను. శూన్యము పైని భూమిని వ్రేలాడచేసెను" అని వ్రాసెను (యోబు 26:7).

కోపెర్నికస్ కంటే 2000 సంవత్సరముల ముందే యోబు ఈ గొప్ప సత్యాన్ని బైబిలు నందు వ్రాసాడు. మరల విజ్ఞాన

శాస్త్రము కంటే ఎంతో ముందు బైబిలు వున్నది.

**జీవ శాస్త్రము :**

ప్రతి జీవిని దాని జాతి ప్రకారము దేవుడు సృజించెనని బైబిలు చెప్పుచున్నది. "దేవుడు జీవము కలిగి చలించువాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమిపైన ఆకాశ విశాలములో ఎరుగును గాకనియు పలికెను. దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము పశువులను, పురుగులను, అడవి జంతువులను భూమి పుట్టించును గాకని పలికెను, ఆ ప్రకారమాయెను" (ఆదికా 1:24).

క్రీస్తు పూర్వము 1500 సం॥లు క్రితమే మోషె ఈ మాటలు వ్రాసెను. కరోలస్ లెన్నియస్ అనునతడు 'జీవరాశుల విశిష్టతల పద్ధతిని' క్రీ॥శ 1735లో తయారు చేసెను. ప్రతి జీవి యొక్క ప్రాథమిక జీవిరాశుల పట్టికను అతడు రూపొందించెను. జీవనోత్పత్తి శాస్త్రము అభివృద్ధిజెందక ముందే, ప్రతి జీవి దాని జాతి ప్రకారము అభివృద్ధి జెందును అని బైబిలు చెప్పుచున్నది.

ఒకే జాతిలో వివిధ పొందికలుంటాయని శాస్త్రజ్ఞులు గుర్తించుందురు. గాని ఒక జాతినుండి వేరొక జాతికి పొందిక యుండదని వారెరుగుదురు. భూమిలో నుండి త్రవ్వి యెత్తబడిన శిలాజ రికార్డును బట్టి ఇంచుమించు 50 రకములైన జీవులు భూమిపై అకస్మాత్తుగా ఉద్భవించెనని గ్రాహ్యమగుచున్నది. శిలాజ రికార్డు ప్రకారము ఈ జీవులు ఏక కణాంగ జీవి నుండి ఉద్భవించలేదు. అవి పరిపూర్ణ జీవులుగా అకస్మాత్తుగా భూమిపై దర్శన మిచ్చెను.

**రక్తము :**

బైబిలు లేఖకులు రక్తము యొక్క ప్రాముఖ్యతను ఎరుగుదురు. ప్రతి జీవికి రక్తము "దాని ప్రాణమునకాధారము" అని మోషే వ్రాసాడు (లేవి 17:14). ఈ మాటలన తడు క్రీస్తు పూర్వము 15 వందల సంవత్స రముల క్రితము వ్రాసాడు. అయితే క్రీ॥శ 1616లో విల్లియం హార్వే అనునతడు శరీరములో రక్త ప్రసరణ జరుగుచున్నది చెప్పే వరకు ఆ సంగతి ప్రజలకు తెలి యదు.

18వ శతాబ్దము వరకు వైద్య పరంగా రక్త విసర్జన జరిగించబడేది. ఈ రకమైన వైద్యము వలన 1803 లో అమెరికా అధ్యక్షుడు జార్జివాషింగ్టన్ చనిపోయెను.

రక్తము పలు విధములైన పనులు చేయునని ఇప్పుడు మనం ఎరుగుదుము. అది శరీరములోని ప్రతి కణమునకు నీటిని, పోషకములను సరఫరా చేయును. ఊపిరితిత్తుల నుండి ప్రతి అవయవమునకది ప్రాణ వాయువును కొనిపోవును.

అది శరీక ఉష్ణోగ్రతను క్రమ బద్దీకరణ చేయును. శరీరమందలి ప్రతి కణము లోని మాలిన్యములను అది శుద్ధి చేయును. మన భౌతిక జీవనము కొరకు రక్త ప్రసరణ అతిముఖ్యము.

వేలకొలదీ సంవత్సరముల నుండి బైబిలు చెప్పునది యదార్ధమని విజ్ఞాన శాస్త్ర పరిశోధన ధృవీకరించినది.

**గోప్యాంగ చర్మ సున్నతి :**

అబ్రాహాముతో తాను చేసిన నిబంధన స్థిరపరచుటకు దేవుడు సున్నతి ఎందుకు కోరెనో ఎవరికీ తెలియదు (ఆదికా 17:11).దేవుడు ప్రతి మగ బిడ్డకు ఎనిమిదవ దినమున సున్నతి జరిగించాలని ఎందుకుకోరెనో ఇప్పుడు తెలియుచున్నది. ఎనిమిదవ దినముననే ఎందుకు?

1920 సం॥లో డెన్మార్కుకు చెందిన విజ్ఞాన శాస్త్రజ్ఞుడగు హెన్రిక్‌డేమ్ అనునతడు రక్తమును గడ్డకట్టించే విటమిన్ 'కె' ను కనుగొన్నాడు. 'కె' అను అక్షరం జర్మన్ భాషలో లో మొదటిది. విటమిన్ 'కె' గనుక లోపించితే కోడి పిల్లలలో రక్తము కారిపోవుచున్నట్లు అతడు గమనించాడు. అది ఎనిమిదవ దినమునకు మానవ శరీరములో సిద్ధమగును గనుక దేవుడు 8వ దినమున సున్నతి ఎందుకు కోరెనో ఇప్పుడు మనం ఎరుగుదుము. ప్రోత్రోంబిన్ అను పదార్ధము రక్తములో తయారగుటకు విటమిన్ 'కె' అవుసరము. అది రక్తము గడ్డకట్టుటకు అత్యవుసరము.

క్రొత్తగా జన్మించిన శిశువులు రెండో రోజునుండి ఐదవ రోజు వరకు నెత్తురు కారుటకు గురి అయ్యే ప్రమాదమున్నదని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అప్పటిలో చిన్న గాయమైనను తీవ్ర పరిణామము సంభవించును. ప్రతి శిశువు 5వ రోజు నుండి 8వ రోజులోపు విటమిన్ కె తయారుచేయుట కారంభించును. 8వ రోజునయితే ప్రోత్రోంబిన్ 110 శాతం తయారగును. ఒక శిశువు యొక్క జీవితమంతటిలోను రక్తము గడ్డకట్టించే ప్రోత్రోంబిన్ శాతం ఆ రోజు అత్యధికముగా యుండును. అందువలన శస్త్ర చికిత్స కొరకు 8వ రోజు చాలా ప్రాముఖ్యమైనది.

**అంతరిక్ష శాస్త్రము (Meteorology)**

క్రీస్తు పూర్వము 935 సం॥లో ప్రసంగి గ్రంధకర్త అంతరిక్షములో గాలి గోళాకారములో తిరుగునని వ్రాసాడు. “గాలి దక్షిణమునకు పోయి ఉత్తరమునకు తిరుగును, ఇట్లు మరల మరల తిరుగుచు తన సంచార మార్గమున తిరిగి వచ్చునని” అతడు వ్రాసాడు (ప్రసంగి 1:6).

వాతావరణ ఉపగ్రహములు వచ్చువరకు వాతావరణ శాస్త్రజ్ఞులు గాలియొక్క వర్తులాకార సంచారమును గూర్చి ఎరుగరు. ఆకాశమేఘములు వర్తులాకారములో పయనించుటను మనం

టివి లలో కూడ నేడు చూడగలుగు చున్నాము. గాని మూడవేల సంవత్సరము లకు ముందే బైబిలు (ప్రసంగి) లేఖకుడు గాలియొక్క గమ్య చరిత్రను ఎరిగియుండెను.

**జలశాస్త్రము :**

బైబిలు లేఖకులు జలశాస్త్రమును గూర్చి ముందే ఎరిగి యుండిరి. "దేవుడు ఉదక బిందువులను పై నుండి కురిపిం చును, మంచుతో కూడిన వర్షము వలె అవిపడును. మేఘములు వాటిని కుమ్మరిం చును, మనుష్యుల మీదికి అవి సమృద్ధిగా దిగును" అని యోబు బైబిలు నందు వ్రాసాడు (యోబు 36:27-28).

సముద్ర జలములను పిలిచి వాటిని భూమిమీద ప్రవహింపజేయువాడు ఆయనే; ఆయన పేరు యెహోవా యని ప్రవక్తయైన ఆమోసు వ్రాసాడు (ఆమోసు 9:6).

"నదులన్నియు సముద్రములో పడును, అయితే సముద్రము నిండుట లేదు, నదులు ఎక్కడ నుండి పారివచ్చునో అక్కడికే అవి ఎప్పుడును మరలిపోవును" అని ప్రసంగి వ్రాసాడు (ప్రసంగి 1:7).

ఈ వచనములో ఆశ్చర్యకరమైన జ్ఞానమున్నది. అది సముద్రము నుండి నీరు ఆవిరియగుట, మేఘములలో అది ఘనీభ వించుట, భూమిపై మేఘములు వ్యాపిం చుట తుదకు వర్షముగానో హిమము గానో భూమిపై పడుటను అవి మనకు వర్ణించు చు భూమిపై జలసంబంధమైన ప్రక్రియ ను తెలియజే యుచున్నవి.

"వర్షమును హిమమును ఆకా శము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారము ను కలుగటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయును" అని యెషయా వ్రాసాడు (యెష 55:10). నేటి జలశాస్త్ర సంబం ధమైన సూత్రములన్నియును బైబిలు నందు కలవు. అయితే బైబిలులో చెప్పబడిన ఈ శాస్త్రీయ సూత్రములను 17వ శతాబ్ధము వరకు జనులు ఎరుగరు. Perault and Mariottle అను శాస్త్రజ్ఞులు 1700 సం॥లో ఈ సూత్రములను గుర్తించిరి.

**సాగర సంబంధశాస్త్రము :**

"సముద్రములో త్రోవ కలుగజే యువాడును, వడిగల జలములలో మార్గములు కలుగజే యువాడు దేవుడే" మని మేత్యూఫౌంటెన్ మౌరియను నతడు యెషయా 43:16-17లో వ్రాయబడి యుండుట గమనించెను. అతడు ప్రసిద్ధిగాంచిన సముద్ర యాన సంబంధ శాస్త్రజ్ఞుడు. అతడు 1806-1873 లో జీవించెను. మరల "సముద్ర మార్గము లలో సంచరించు" మత్స్యముల గూర్చి కీర్తనలు 8:18లో అతడు చదివెను.

బైబిలును బట్టి మౌరి సముద్ర

మార్గములను కనుగొన్నాడు. సముద్ర యాత్రికులు నేడు పయనించు సముద్ర యాన మార్గములపటమును అతడు తయారుచేసాడు.

మనందరికీ ముందు వున్న గొప్ప విజ్ఞుడు ఈ బైబిలు లేఖకుల కలములను నడిపించాడు. ప్రవక్తల ద్వారా ప్రవచించాడు. ఆయనను దేవుడు అని బైబిలు పిలుచుచున్నది.

**– రిచర్డ్ ఏడీ.**

## క్రైస్తవులను దేవుడు ఆదుకొనును
## (God Cares for Christians)

తమ ఇబ్బందులలో దేవుడు వారిని విడిచిపెట్టేసారని క్రైస్తవులు కొన్ని సార్లు తలంచ వచ్చును. గాని చివరకు మేలు కలుగునిమిత్తము దేవుడు సమస్తము సమాకూర్చి జరిగించును. "దేవుని ప్రేమించువారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28).

దేవుని ప్రేమించు వాడు దేవుని చిత్త ప్రకారము జీవించునని యోహాను చెప్పుచున్నాడు (2యోహాను :6) తాము మోయలేని భారములను మోయవలెనని దేవుడు తన ప్రజలను ఎన్నడు కోరడు (1 యోహాను 5:3). నశించిన వారందరని దేవుడు సువార్త ద్వారా పిలుచుచున్నారు (2 థెస్స2:13,14). విశ్వాసముతో ఆయనపిలుపునకు లోబడినవారికి మేలు కలుగుటకు సమస్తము సమకూడి జరుగును (మత్తయి 7:21). ఇంకో మాటలో వారు పరలోకము చేరుకొందురు.

ఆయనను ప్రేమించి స్వీకరించు మనుష్యుడెట్టివాడో దేవుడు ముందుగానే ఎరిగి యుండెను. మనముగతాన్ని ఎట్లు ఎరిగి యున్నామో, దేవుడు భవిష్యత్తును అట్లు ఎరిగియున్నారు. గత చరిత్ర నెరిగినంత మాత్రమున అది సంభవించ లేదు. ఆయనకు విధేయులైనవారు అపరాధభారము నుండి విడుదలపొందుదురని దేవుడు ముందుగానే నిర్ణయించెను. వారు నీతిమంతులని తీర్చబడి, పరలోకమునకు చేర్చబడి మహిమ పరచబడుదురు (రోమా 8:29-30).

**క్రైస్తవులను గూర్చి దేవుడు చింతించును:**

"దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" యని అపొ. పౌలు అడుగుచున్నాడు (రోమా 8:31). తన వారిని గూర్చిన చింతనను బట్టి వారికొరకు ఆయన బలియాగము చేసెను.

"తన సొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకు ఎందుకు అనుగ్రహింపడు?" (రోమా 8:32). ఇతరులకొరకు తన సొంత కుమారుని అనుగ్రహించిన వాడు వారికి ఏమేలును కొదువ చేయడు.

దేవుడేర్పరచుకొనిని వానిని దేవుడు తప్ప మరెవడు నిందింపజాలడు. దేవుడు అపరాధములనుండి విడిపింపబడి నవారని మనలను గూర్చి పలికియున్నారు. మన పక్షమున విజ్ఞాపన చేయుటకు క్రీస్తు ఉత్తరవాదిగా సంసిద్ధుడై యున్నారు (రోమా 8:33-34).

**క్రైస్తవులు విజేయులకంటె గొప్పవారు.**

శత్రువులు మనలను వధించబడిన గొర్రెలవలె భావించవచ్చును, గాని మనము పాపమును మరణమును జయించిన వారము (రోమా 35-39). మనలను ప్రేమించు రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు గొప్పవిజయము అనుగ్రహించబడియున్నది. "మరణ మైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసునందు దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను" (రోమా 8:37-39).

**ముగింపు :**

దేవునికి నమ్మకముగా యున్నవాడు చివరకు పరలోకపు మేలును పొందునని నిర్ధారణ ఇయ్యబడెను. అపరాధమునుండి దేవుడతనిని విడిపించారు, మహిమకు అప్పగించారు. తనకు అవుసమైన మేలులనను గ్రహించుటకు సృష్టికర్త సిద్ధముగా యున్నారు. గనుక దేవుని ప్రేమనుండి ఎడబాపుశక్తి యేమీ లేదు. దేవుడతని గూర్చి చింతించుచున్నాడనే నమ్మకముతో క్రైస్తవుడు తన జీవన యాత్ర కొనసాగించుకొనవచ్చును.

-గేరీ హేంప్టన్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

# దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు
## (Our God Forever)

గొప్ప జీవిత రహస్యమును తెలిసి కొనగోరు చున్నావా? కీర్తనలు 48:14 యేమి చెప్పుచున్నదోచూడుము " ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు. మరణము వరకు ఆయన మనలను నడిపించును".

ఈ గొప్పసత్యము బలహీనులకు బలము నిచ్చును; నిరాశజెందినవారికి ఆదరణనిచ్చును. నిట్టార్పులో యున్న వారి ఆత్మకు ఆరోగ్యము నిచ్చును, శ్రమల నొందు వారికి శాంతి ననుగ్రహించును మరణించువారికి నిరీక్షణనొసగును.

ఈ దేవుడెవరు? ఆయన భూమ్యా కాశములను సృజించారు, అన్నిసంగ తులు ఆయన కంట్రోలులో యున్నవి. ఆయన సూర్య చంద్రులను, నక్షత్రములను కలుగ జేసారు, ఆయన సెలవు లేకుండా ఒక్క పిచ్చుక కూడా నేలకూలదు. ఆయన మనతల వెంద్రుకల సంఖ్య నెరిగిన వాడై యున్నారు. ఆయన పక్షుల కాహారమును మానవులకు అనుదినాహారము ననుగ్రహించును. ఆయన మన కంటే మనలనే బాగుగా సంరక్షించగలరు. అవును ఆయనే మనలను సృజించెను. మనమాయన ప్రజలము, ఆయన మేపుగొర్రెలము (కీర్తన 100:3). ఆయన పరిశుద్ధుడు, నీతిమంతుడు, కృపగల వాడు, మనలను ప్రేమించువాడు, మన దేవుడు !.

ఇంత గొప్ప దేవుని కంటె వేరొకని యందుగాని, వేరొక దానియందు గాని మనము నమ్మిక యుంచలేము ఒకనొకదిన మందు ఈ భూమియు దాని సమస్త కృత్యములునులయమైపోవును. గాని దేవుడు యుగ యుగములు నిలిచి యుండును.

భౌతిక జీవితం స్థిరమైనదికాదు. చలనం లేనిదికాదు. అన్ని కాలములలోను మనము కదలింపబడుచున్నాము. జీవితంలో మనం కదలాలి. గాని ఏదిశలో కదలాలి? మనం పైకి వెళ్లుచున్నామా ? లేక దిగ జారుచున్నామా? దేవుడే మన మార్గదర్శి ఆయనే వెలుగు. ఆయనలో చీకటి యేమిలేదు. ఆయన మార్గములు స్థిరమైనవి, ఖచ్చితమైనవి ఆయన సలహాలు విలువైనవి. ఆయన జ్ఞానముకు దేవుడు . జ్ఞానియైన దేవుడు. ఆయన మన శ్రమల నెరుగును. ఆయన మనలో ప్రతి వానిని ప్రత్యేకముగా పోషించి సంరక్షించును.

యిది నీ జీవిత కాలమంతయు మార్గదర్శిగా యుండనిమ్ము మరణము వరకు యుండనిమ్ము. ఆయన తన దక్షిణబాహువు చేత ప్రేమతో నిన్ను నీతి

మార్గములో నడిపించును, ఆయనతో నడిపించబడితే నీ వెన్నడు నశించవు.

- బిల్ డిల్లాం

**సంక్షిప్త ప్రసంగము:**

## గోజాడిన స్త్రీ ఉపమానం

(అంశము : లూకా 18:1-8)

**ఉపోద్ఘాతము :** ఉపమానమును గూర్చి మనకు ముందుగానే వివరించబడింది.

ఎడతెగక ప్రార్థన చేయుటయందు విసుగ చెందకుము : ఓరిమితో చేయు ప్రార్థన శక్తివంతమైనదై దేవుని ద్వారాకొన్ని కార్యములు జరిగించును. మన పనులు మనము చక్కదిదుకోలేనప్పుడు దివ్యౌషధముగా ఉపయోగపడునది ప్రార్థన మాత్రమే.

ఆయుపమాన మేదనగా

ఎ. లూకా ఉపమానము యొక్క ప్రయోజనమును గూర్చి ముందుగానే తెల్పెను.

1. ఉద్దేశ్యము : "నరులు విసుగక నిత్యము ప్రార్థించవలెను".

2. మనము నిత్యము ప్రార్థించవలెను (1 థెస్స 5:17, 1తిమో 2:8

3. గ్రీకు పదము "మూర్ఛిల్లు"

ఎ. స్పృహ తప్పు

బి. నిరాశచెందు

సి. విడచిపెట్టు

డి. విసుగుచెందు, అలసిపోవు, నిరాశ చెందు, భయపడు.

4.సంక్షిప్తంగా చెప్పాలంటే విడచి పెట్టవద్దు,ప్రార్థించుట మానవద్దు

బి. ఉపమానమనునది రూపకం కాదు.

1. ఉపమానమనునది కథలోని మూలాంశమును తెలియ జేయునది.

ఎ. అనగా భూలోక సంబంధమైన కథకు పరలోక భావాన్ని తెలియజేయుట.

బి. దృష్టాంతములు వేర్వేరు విధములు

1. చిన్ని కథలు (మంచి సమరయుడు లూకా 10:30-37).

2. సామెతలు (పులిసిన పిండి మత్తయి 13:33)

3. గురుగులను గూర్చి తెలుపబడిన ఉపమానం మత్తయి 13:24-30-36-43.

4. ఉపమానునది పై విషయములను స్పష్టముగా తెల్పును.

5. ఉపమానము లికను అనేక రకములు "తప్పిపోయిన గొఱ్ఱె" (లూకా 15:3-7).

2. ఉపమానమనునది అన్యాయస్థుడైన న్యాయవాదికి, కరుణామయుడైన దేవునికి గల వ్యత్యాసమును తెల్పుటయే (మత్తయి 7:7-11).

1. దేవుడు అన్యాయస్తుడు కాదు : (7 వ వచనం)

ఎ. జీవితం సౌఖ్యవంతమైనది కాదు.

ఉదాహరణ : ప్రజలు కొందరు గృహాలు కోల్పోయిన వారు, అప్పుడప్పుడు అనారోగ్యంగా ఉండేవారు. పేదరికంతో బాధపడేవారు క్లిష్టపరిస్థితిలో నున్నవారు జీవితమనేది సుఖవంతమైనది కాదంటారు

1. జీవితం మనలను ఎన్నో మలుపులు త్రిప్పును.

2. విసుగు చెందిన సొలోమోనును వినుము (ప్రసంగి 2:11)

3. ప్రగాఢమైన విచారము, శ్రమలు, వేదన, ఇవన్నియు యోబు ఎరుగును,అతని పలుకులు (యోబు 2:13,31).

బి. జీవితంలో ఏర్పడిన సంఘటనలను సాతానుడు మనపట్ల వ్యతిరేకంగా వాడుకుంటాడు.

1. అనుకూల సమయం, ప్రతి కూల సమయంలో కూడా మనదృష్టిని యేసుకు దూరం చేయాలని సాతాను ప్రయత్నిస్తాడు.

ఎ) ఒకప్పుడు ఐశ్వర్యవంతులగుటచే శోధించబడు తాము.

బి.మరొకప్పుడు శోధనల వలన విచారింపబడుదుము.

2. వాడి మాయోపాయములు మనకు తెలియనివి కావు.

3. పరిస్థితులు ప్రతికూలంగా యున్నపుడు దేవుని నిందించే పరిస్థితికి వాడు మనల్ని తీసుకు వెళ్తాడు.

సి.మన విషయంలో దేవుడు అన్యాయస్థుడు కాదు.

1. దేవుడు పక్షపాతికాడు (రోమా 2:11,1 పేతురు 1:17).

*2.* ఆయన వాత్సల్యతను బట్టి తన ప్రియులను అత్యధికంగా ప్రేమించే దేవుడు.

3. మన సహించ లేని శోధనలో ఆయన మనలను పడవేయడు (1 కొరింధి 10:13).

II. దేవుని వేడుకొను విషయంలో మనం విసుగు చెందకూడదు (5,8 వచనములు.

ఎ దేవుడు కొన్ని సమయాలలో విషయంలో ఎందుకు జాగు చేయు చున్నారు?

1. ఉదాహరణ :

ఎ. యేసు శిష్యులు తుఫానులో చిక్కుకొని గంటల తరబడి పడవనడిపిరి (మార్కు 6:48).

బి. లాజరు మరణించుటకు యేసు అనుమతించెను.(యోహాను 11 అ॥)

సి. దేవుడు క్షణమాత్రంలో రోగులను బాగుచేయగలడు. కాని తరుచుగా ఎందుకు వారిని శ్రమలతోను, కష్టముతోను, అనారోగ్యంతోను, బాధతోను ఉండుటకు అనుమతించును?

2. ఆలస్యాలు తిరస్కారము కాదు.

3. విశ్వాస పరీక్ష మనల్ని బలపరుస్తుంది (యాకోబు 1:2-4).

4. తాత్కాలికమైన ఆలస్యాలు మనమాయనపై ఆధారపడునట్లు చేస్తాయి (11

కొరింథి 12:10).

5. ఆలస్యాలు దేవుని శక్తిని మహిమను కనుపరుచును. ఉదాహరణలు : యోసేపు, గిద్యోను. మరియు పౌలు

ఉదాహరణకు : ఆసియాలో మారుమూల ప్రాంతంలో ఒకదైన సేవకుడు పనిచేస్తున్నాడు. ఒకసారి ఆయనకు జబ్బు చేసింది. దానికి తోడు ఆయనకు రావలసిన చెక్కురాలేదు. అందుచేత చాల నిరాశ చెందాడు. ఇంత అత్యవసర పరిస్థితిలో నాకు ఆర్థిక సహాయమందు లేదే అని చింతించాడు. డబ్బు లేనందున ఆహారం తక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకున్నాడు. ఒక నెల గడచిన తరువాత 'చెక్కు' అందినది,. వెంటనే మంచి ఆహార పదార్ధలు కొనుక్కున్నాడు. జీతం అందని కాలంలో దేవుడు తనను పూర్తిగా విడచి పెట్టాడని చింతిచాడు.

ఆరోగ్యం మెరుగు పడిన తరువాత కొన్ని దినాలు గడచాక, తన దేశానికి వెళ్ళాడు. దైవ సేవకుడు తన దేశంలో ఒక సభలో తన అనుభవాలు చెప్పవలసి వచ్చింది. తాను బలహీన స్థితిలో ఉన్నపుడు జీతం కూడా అందలేదు. అందుచేత అర్ధాకలిగా భోజనం చేసేవాడనని సభకు తెల్పాడు. ఇంతలో ఒక క్రైస్తవ వైద్యుడు దైవ సేవకుని అతని జబ్బు లక్షణాలను గూర్చి ప్రశ్నించి, అంతా వినిస తరువాత" అయ్యా; మీకు సకాలంలో జీతం అందియుంటే, విలువైన ఆహారం భుజించే వారు. దానివల్ల మీరు యింత కాలం కూడా జీవించరు. మీ ఆరోగ్యం కోసం అనంత జ్ఞానియైన దేవుడు మీ 'చెక్కు' ఆలస్యం చేసాడు. మీరు అర్ధాకలిగా భోజనం చేయుట దేవుని చిత్తం, ఒకవేళ నేనే మీ డాక్టరునైతే, మీ రోగానికి అట్టి అల్పాహారమే సరియైన భోజనమని తెల్పుదును అన్నాడట.

బి. దేవుడు మన విశ్వాసాన్ని పరీక్షించి, అనేక సార్లు మనమాయనను అర్ధించేలా తీర్మానిస్తారు.

1.మన కోరికలను ఆయన ముందుం చినపుడు ఆయన యీ దిగువ యీవులు నియ్యగలడు.

ఎ. వివేకము (యాకోబు 1:5-6)

బి. ఇతరుల కొరకు ప్రార్థించుట(1 యోహాను 5:16).

సి. క్షమాపణ మరియు మార్పు

2. మనము వేడుకొనక ముందే మన అవసరతలు ఆయనకు తెలుసు (మత్తయి 6:7,8).

3. ఒక యోగ్యుడైన తండ్రి తన బిడ్డల కన్నియు సమకూర్చును (లూకా 11:5-13).

సి. దేవుడు మన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాడు (లూకా 18:7-8).

1. దేవుడు దుష్టులను వర్ధిల్లనీయుడు. (గలతీ 6:7-9)

2. ఏది దీర్ఘకాలంగా భావిస్తామో, అది చాల సంకుచిత మౌతుంది (పిల్లలు అలా భావిస్తారు).

3. కొంత కాలం ఓపికతో కనిపెట్టుము (రోమా 8:18).

III. మన విశ్వాసంతో అడుగవలెను.

ఏ. విశ్వాసం లేని వారు విడచిపెడతారు. శిప వచనము.

1. కొందరి స్వభావము ఒకటి, రెండు సార్లు ప్రయత్నించి ఇకవిడిచి పెడదామను కుంటారు కొందరు.

2. దేవుడు శ్రద్ధాసక్తులు గలవారిని చూచును (ప్రకటన 2:10).

3. తన కుమారుని మన కొరకు బలి దాన మివ్వడంలో ఆయన ఎంత శ్రద్ధ చూపారో ఆలోచించండి.

4. క్రీస్తు ద్వారా ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి దేవుడు దీర్ఘకాలం వేచియున్నారు (గలతీ 4:4,5).

బి. విశ్వాస సహితమైన ప్రార్థన శక్తివంతమైనది.

1. ఉదాహరణ : ఒక వ్యక్తి "ఈ కొండ కదలి పోవాలని" ప్రార్థించాడట. కొంత సేపైన తరువాత కిటికీ దగ్గరకు వెళ్ళిచూచి "నేననుకున్నట్టే" ఈ కొండ కదలలేదు అని భావించాడు.

2. ఉదాహరణ : దేవుని మందిరంలో కొందరు వర్షం కోసం ప్రార్థించారట. కాని ఒక బాలిక మాత్రమే గొడుగుతో దేవాలయా నికి వచ్చిందట.

3. "ఆవ గింజ"ంత విశ్వాసం మనం కలిగి యుండాలి (లూకా 17:6).

4. విశ్వాస సహితమైన ప్రార్థనకు తండ్రియైన దేవుడు జవాబిచ్చును అని యేసు వాగ్దానము చేసెను. (మత్తయి 21:22; మార్కు 11:24; 1 యోహాను 5:14వ 15)

5. విశ్వాస సహితమైన ప్రార్థన ఒక మార్పును కలుగజేయును. (యాకోబు 5:13,16-18).

6. విశ్వాస పూరితమైన ప్రార్థనలు శక్తివంతముగా నుండును (మత్తయి 18:19).

7. ఉదా : విశ్వాసపూరితమైన వాహనము ప్రార్థన, విశ్వాసమే శక్తి కలిగిన ఇంధనము.

సి. యేసు వచ్చినపుడు యీ లోకములో విశ్వాసమును కనుగొనునా ?

1. ఆయన వ్యక్తిగతంగా మనుకున్నారు.

2. నీ పరిస్థితి ఏమి ?

3. క్రీస్తు యేసు నందలి విశ్వాసంతో నడచుట, ఎదుగుట అనేది వ్యక్తిగతం.

**ఆహ్వానం** : ప్రార్థన అనేది దేవుని ప్రజలకివ్వబడిన ప్రత్యేక అవకాశం దేవునితో సంభాషించుటకు, ఆరాధించు టకు, వేడుకొనుటకు యీ

ప్రార్ధన అవసరం. నేటికీ నీవు క్రైస్తవుడు కానిచో, క్రీస్తుకు లోబడి రక్షణ సువార్తనంగీకరించి, పాప క్షమాపణ పొంది క్రైస్తవునిగా ఆత్మ ఫలములు క్రీస్తునందు అనుభవించు.

మరి నీవు ప్రభువు సన్నిధికి రావా?

నీవు సువార్తకు విధేయుడవు కావాలంటే

1. యేసు దేవుని కుమారుడని విశ్వసించాలి. (యోహాను 8:24)

2. పాపముల కొరకు పశ్చాత్తాపము నొందుము (అ॥కా॥ 17:30,31).

3. యేసే ప్రభువనని నోటితో ఒప్పుకొనుము (రోమా 10:8-10).

4. పాప విమోచన కొరకు బాప్తీస్మము పొందుము (అ॥కా॥ 2:38)

- రోజర్ రైట్

**స్థానిక సంఘాభివృద్ధి:**

## సంఘపెద్దలు, వారి ఎంపిక ఆమోదము
## (Elders - Their Selection and Approval)

ప్రతిస్థానిక సంఘము దాని అధికారులను ఏర్పరచుకోవాలని దేవుని సంకల్ప మైయున్నది. అనేక సందర్భాలను బట్టి యిది గోచరమవుచున్నది. ప్రతిస్థానిక సంఘము క్రీస్తునందుండి స్వయంపాలన కలిగియుండుటకు మొదట్లో దానికి సాధ్యము కాలేదు. అందువలన పరిశుద్ధాత్మ యొక్క అద్భుత ప్రత్యక్షతల ద్వారా అసాధారణంగా దేవుడు దానికి సహాయ పడ్డారు. ఈ అద్భుత ప్రత్యక్షతల ద్వారా అసాధారణంగా దేవుడు దానికి సహాయ పడ్డారు. ఈ అద్భుత వరములు తాత్కాలికమే యని పౌలు చెప్పాడు. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి జెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపొస్తలులుగాను కొందరిని ప్రవక్తలనుగాను ఉపదేశకులుగాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమైయుండి మనుష్యుల మాయోపాయము చేత వంచనతోను తప్పు మార్గమునకులాగు కుయుక్తితోను గాలికి కొట్టుకొని పోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమై నట్లుండక ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయ ములలో ఎదుగుదము. ఆయన శిరస్సయియున్నాడు. ఆయన నుండి సర్వశరీ రము చక్కగా అమర్చబడి తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమా ణము

చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన కలిగిన బలము చేత అతుకబడి ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజే కొనుచున్నది" (ఎఫెసీ 4:13-16).

లేఖనములు సంపూర్తి అయిన అనతి కాలములోనే సంఘము ఈ పరిపూర్ణ స్థితికి చేరుకొన్నది. అద్భుత సహాయములన్నీ ఆపుచేయబడినవి. నాటినుండి సంఘము స్వశక్తిచేత హెచ్చరిం పబడి అభివృద్ధి జెందవలసి యున్నది.

సంఘము సత్యమునకు స్థంభము ను దాని ఆధారమునైయున్నదని చెప్పబడి నది (1 తిమో 3:15). అది ప్రభువు చేతిలోయున్న సువర్ణదీప స్థంభమైయుండి భూదిగంతముల వరకు మార్గమును చూపువెలుగును ప్రకాశింపవలసియున్నది. సంఘము దేవుని స్వాస్థ్యమని పిలువబడి నది. (ఎఫెసీ 1:11,14,18). దానిలోని సభ్యులందరు ఆయన దాసులు లేక పరి చారకులు.

యెరూషలేములోని సంఘమునకు అపొస్తలులు ఇట్లు చెప్పారు. "సహోదరు లారా, ఆత్మతోను జ్ఞానము తోను నిండు కొని మంచి పేరుపొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము" (అపొ.కా. 6:3). సంఘములో పరిచర్య చేయుటకు ఈ మనుష్యులు స్థానిక సంఘముచే నియమింపబడిరి. సంఘనాయ కులను ఏర్పరచుకొనే బాధ్యత స్థానిక సంఘమునదేయని అపొస్తలులెరిగి వారిని అట్లు హెచ్చరించారు.

అపొ.కా. 16:1-3లో అపొ. పౌలు లుస్త్ర, ఈకొనియ పట్టణములకువెళ్లుట మనం గమనిస్తాము అక్కడ అతడొక యౌవనస్థుని కనుగొని సువార్తలో తనకు తోడుగా యుండుటకు తీసికొనెను. "అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరుల వలన మంచిపేరు పొందిన వాడు".

స్థానిక సంఘములు తమ స్వంత పరిచారకులను ఏర్పరచుకొనే అలవాటు కలిగిన వారని దిగువ సంగతులు తెలియజే యుచున్నవి: 1) "నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని యెంచి పత్రిక లిత్తురో వారిచేత మీ ఉపకార ద్రవ్యమును యెరూషలేమునకు పంపుదును" (1కొరింథీ 16:3). 2) "మరియు సువార్త విషయము సంఘములన్నిటిలో ప్రసిద్ధిచెందిన సహోదరుని అతనితో కూడపంపు చున్నాము. అంతే గాక మన ప్రభువునకు మహిమ కలుగునిమిత్తమును మాసిద్ధమైన

మనస్సు కనుపరచు నిమిత్తమును ఈ ఉపకార ద్రవ్యము విషయమై మాతో కూడ అతడు ప్రయాణము చేయువలెనని సంఘములవారతని ఏర్పరచుకొనిరి" (2 కొరింథీ 8:19). 3) మరల "తీతు ఎవడని ఎవరైన అడిగిన యెడల అతడు నా పాలివాడును మీ విషయములోను జతపనివాడునైయున్నాడనియు, మన సహోదరులెవరని అడిగిన యెడల వారు సంఘముల దూతలును క్రీస్తు మహిమయునై యున్నారనియు నేను చెప్పుచున్నాను" (2 కోరింథీ 8:23).

పైన చెప్పబడిన లేఖనములను బట్టి సంఘము (పోపు కాదు, ఒక డయోసిస్ కాదు) తన స్వంత పాలకులను ఏర్పరచుకొనవలెనని గ్రాహ్యమగుచున్నది. పెద్దల ఏర్పాటు (Selection) ను గూర్చి చెప్పబడక పోయినను, అది అవసరం లేదు; అది ఒక సంఘము తన పరిచారకులను, సువార్తికులను, ఉపదేశకులను ఏర్పరచుకొనడానికి సామర్థ్యము గలదైతే అది తన పెద్దలను కూడ ఏర్పరచుకొనగలదు.

తదుపరి ఉద్భవించే ప్రశ్నయే మంటే, ఈ ఎంపిక ఎట్లు జరుగవల యును? క్రొత్త నిబంధనలో ఈ ప్రశ్నకుతగు రీతిగ జవాబీయబడలేదు. ప్రతి సందర్భములోను దేవుడు తన ప్రజలకు యేమి చేయాలో చెప్పారు గాని దానిని ఎట్లు చేయాలో చెప్ప లేదు. గనుక దానిని ఎట్లుచేయాలో వారి విజ్ఞతకు వదిలిపెట్టబడినది. మనం చేయు ప్రతిదానికి కొన్ని నియమములు ఏర్పాటు చేయబడ్డాయి. యివి విపులముగానే యున్నాయి గనుక వాటిని జాగ్రత్తగ మనం పాటించాలి.

ఈ సామాన్య సూత్రములను పరిశీలించకముందు, మనం తరుచు ఎదుర్కొను ఈ ప్రశ్నను గమనించుదాం. పెద్దలను ఎంపిక చేసుకొను పద్ధతిని గూర్చి ప్రభువు నిర్దిష్టమైన చట్టముల నెందుకు ఈయలేదు? జవాబు : ప్రభువు తన సంఘమును పాలించుట కొరకు నిర్దిష్టమైన చట్టముల నిచ్చియున్న యెడల, తల యెత్తు సమస్యలన్నిటిని గూర్చిన చట్టముల కొరకు భూలోకమందలి గ్రంథములన్నీ సరిపోవు.

ఏదైనా ప్లీడరు (న్యాయవాది) ఆఫీసుకు నీవు వెళ్లితే అందులో వందల కొలది పెద్ద గ్రంథములను కనుగొం దువు. ఆ న్యాయవాది వాటన్నిటిని చదివేసి పండితుడయ్యాడ నుకొందువా? కానేకాదు వాటన్నిటిని అతడెన్నడు చదువడు. తన యొద్ద నున్న ఈ గ్రంథము లన్నీ యిదివరలో కోర్టులు పరిష్కరించిన కేసులు, వాటి

తీర్పులతో నిండి యుంటా యి. ఏదైనా న్యాయవాది యెుద్దనున్న కేసు వాదించడానికి వచ్చుసరికి, దానికి సారూప్యముగా యున్న పాతకేసు యెుక్క రికార్డును ఈ గ్రంథాలలో అతడు పరిశీలిస్తాడు. అతని చేతిలో యున్న దానితో సమానమైన కేసు యెుక్క రికార్డు దొరికితే అతని పని తేలికయే. ఒక వేళ అట్టిది అతనికి దొరుకకపోతే, చట్టాన్ని రుజువులను పొందుపరచి తన వాదాన్ని బలపరచుకొనును. ఉన్నత న్యాయస్థానములు ఎన్ని వేల కేసులను పరిష్కరించినా, రోజూ ఏదో ఒక క్రొత్త కేసు బయటికి వస్తూనే యుంటాది. అన్నియుగాలలో యున్న మానవులం దరి సమస్యల పరిష్కారానికి దేవుడు తన గ్రంథమందు ప్రత్యేక చట్టములను వ్రాయించితే, అది ఎన్ని సంపుటిల గునో గదా. అయినను మానవుని జీవముకు భక్తికి కావలసిన వాటన్నిటి ని ఆయన తన గ్రంథమందు లిఖించి యిచ్చారు.

కొన్ని సాధారణ సూత్రము లను గమనింతము: " మీ రేమి చేసినను దేవుని మహిమకొరకు చేయుడి" (1కొరింథీ 10:31). ఈ సాధారణ సూత్రము స్వార్థపరత్వాన్ని, గుంపుతత్వాన్ని అట్టి లక్షణాలన్నిటిని ఖండించుచున్నది.

"సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి" యను మరియెుక సూత్రాన్ని పౌలు ద్వారా పరిశుద్ధాత్ముడు యిచ్చారు (1 కొరింథీ 14:40). పెద్దలను ఏర్పాటు చేయడంలో అవసరమైన నియమమును ఈ సూత్రము మనకు తెలియజేయు చున్నది. మనం యేమిచేసినా మర్యాదగా, క్రమముగా చేయాలి. పెద్దల ఏర్పాటు క్రమముగా జరగాలంటే మనం కొన్ని సాధారణ నియమాలను పాటిం చాలి.

సంఘపాలకులను ఎంతమందిని ఎంపిక చేయాలో యనునది మెుదటి నిశ్చయత. అప్పటికే సంఘములో పెద్దలున్న యెడల దానిని వారు నిశ్చయిస్తారు. అట్టివారు లేనియెడల విశ్వాసములో స్థిరులుగా యుండి, పెద్దలుగా ఏర్పరచబడడానికి అర్హతగల పురుషుల కమిటీని ఏర్పరచుకొని వారి నిర్ణయము చొప్పున సంఖ్యను నిర్ణయించి అప్పుడు స్థానిక సంఘము పెద్దలుగా పనిచేయు పురుషులను ఎంచుకోవాలని చెప్పాలి. ఈ విషయంలో బాధ్యతారహిత 'ప్రజాస్వామ్యాన్ని' ప్రోత్సహించకూడదు. అప్పుడు సమస్తము మర్యాదగాను క్రమముగాను జరుగును. స్థానిక సంఘ సభ్యులు తమ పెద్దలను వలువిధములుగా ఎంపిక

చేసుకొనవచ్చును. ఈ ప్రక్రియ దిగువ రెండు విధములుగా జరిగించబడవచ్చును.

**1. నిశ్చయించు కమిటీ :** పెద్దల స్థానములో పనిచేయుటకు ఒక కమిటీని ఏర్పరచుకొన వచ్చును. ఈ కమిటీ వారు కొంతమంది పేరులు చెప్పి వారిలో సంఘము పెద్దలుగా యుండగోరువారిని తెలియజేప్పుమని అడగాలి. అట్టివారందరు పెద్ద కుండవలసిన అర్హతలుగల వారైయుండాలి. అట్టి అర్హత గలవారి పేర్లన్నియు స్థానిక సంఘ సభ్యులకు తెలియజేయబడాలి. వారిలో స్థానిక సంఘము ఎవరిని పెద్దలుగా ఎంచుకొనుచున్నారో ఒక వారం రోజులలో తెలియజేయుమని అడగాలి. ఎవరి పేర్లయితే ఎంచుకొనబడినవో అట్టివారి అర్హతలు ఎన్నడు బహిరంగచర్చకు రాకూడదు. అట్టి చర్చకు తావిస్తే సంఘములో విద్వేషాలు తలెత్తును.

**2. వ్రాసి యిచ్చే పద్ధతి (Write in method) :** పెద్దలు లేని సంఘములో ఒక కమిటీని ఏర్పరచుట ఎంత కష్టమో పెద్దలను ఏర్పచుట కూడ అంతే కష్టము, పైన చెప్పిన కమిటీ అక్కర్లేదనుకుంటే, సహోదరులు కొంతమందిని ఏర్పరచుకొని వారిని గూర్చిన సమాచారము సంఘ సభ్యులకు ఉత్తరముల ద్వారా పంపి వారి ఆమోదమును ఒక వారంలోగా తెలియజేయమనాలి. వారి ఉత్తరముల న్నియు స్థానిక బోధకుని సమక్షము లోగాని, వేరొక స్థానిక సంఘము యొక్క పెద్దల సమక్షములోగాని తెరువబడి, సంఘ సభ్యులు ఎవరిని ఎంచెకొనిరో వారిని పెద్దలుగా నియమించాలి.

ఎవరినైతే ఎక్కువ మంది ఎంపిక చేసుకొన్నారో వారినే పెద్దలుగా నియమించాలి. తదుపరి ఒకవేళ ఎవరి పేరును ఎక్కువ మంది నిరాకరించారో అట్టివారు పెద్దలుగా యుండుటకు కొరుకొనకుడదు. అతడంగీకరించినను స్థానిక సంఘమునకు ఆయోగ్యమైన పరిచర్య చేయలేడు. ఒకని పర్యవేక్షణను స్థానిక సంఘము నిరాకరించినపుడు అతడు విజయవంతమైన పనిచేయలేడు. అట్టివాడు పెద్దగా యుండి పాలించగోరునపుడు దేవుని యింటిలో గందరగోళమేర్పడును.

- ఎల్.ఆర్.విల్సన్

## వధువు కావలెను

***వరుడు - I***

వయస్సు : 29 సంగులు

చదువు : M.Tech.(U.S.A)

ఎత్తు : 5'11"

ఉద్యోగము : అమెరికాలో

సాఫ్ట్ వేర్ ఇంజనీర్ & Consultant

సంఘము: క్రీస్తు సంఘము

***వరుడు - II***

వయస్సు : 27 సంగులు

చదువు : B.Tech.(M.B.A)

ఎత్తు : 5'10"

ఉద్యోగము : సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అమెరికాలో

సంఘము: క్రీస్తు సంఘము

**వధువుకు కావలసినవి:** భక్తి గల స్త్రీ యైయుండాలి. 23-25 సంగుల లోపు యుండాలి. సన్నగా,పొడవుగా,చామనఛాయగాని అంతకు మించియుండాలి. B.C.A, M.C.A, B.Tech, B D S, గాని B P T గాని M B B S డాక్టర్ గాని అయ్యుండాలి. ముఖ్యముగా క్రీస్తు సంఘస్థులై యుండాలి. అందముగా యుండాలి. వీలయితే అమెరికా వెళ్లటకు ఇష్టపడాలి. ఇంగ్లీషు చక్కగా మాట్లడుట అవుసరం. ఈ అర్హతగల వారు తమ బయోటేటాతో ఫోటోను జతపరచి వెంటనే దిగువ అడ్రసుకు పంపవలెను.

**SATYA VANI**

P.O.Box. 80,

Kakinada- 533 001

Cell: 99855 57181 , 0884 - 2363722

# మీ కొక గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్ విద్యార్థులకు, బోధకులకు,తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

## Satya Vani

**#7-9-35, Sambamurty Street,**

**Kakinada - 533 004. Ph: 0884- 2363722**

**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. VM/KD/02/2009-11**

To

From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St. Kakinada - 533 0..